# ప్రజల ఆశీస్సులతో మరోసారి గెలిచి వస్తా

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా తెలంగాణ భవన్ లో బీఫారం అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ కి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్దిలో అగ్రస్థానంలో నిలిపాను. వనపర్తి భవిష్యత్ కు కేసీఆర్ సహకారంతో గట్టి పునాదులు వేశాను.వనపర్తి ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే ఈ అభివృద్దిని మరింత ముందుకు తీసుకెళ్తాను.ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్ , మత్స్య, వ్యవసాయ కళాశాలలను ఏర్పాటు చేశాం.విశాలమైన రహదారులు, నూతన మార్కెట్, వే సైడ్ మార్కెట్, సమీకృత మార్కెట్, టౌన్ హాల్ , మాతా శిశు ఆరోగ్యకేంద్రం నిర్మాణం, రహదారుల విస్తరణ పట్టణానికి కొత్త శోభ తెచ్చాయి.లక్ష ఎకరాలకు పైగా సాగునీరు తీసుకువచ్చాం .. వలసెల్లిన ప్రజలు వెనక్కి వస్తున్నారు. సాగునీటి రాకతో పంటలు పుష్కలంగా పండుతున్నాయి.ఐటీ టవర్ ను వనపర్తికి తలమానికంగా నిర్మిస్తాం. ఇచ్చిన, ఇవ్వని హామీలు నెరవేర్చాను. ప్రణాళి కాబద్దంగా వనపర్తి అభివృద్దికి బాటలు వేశాను. కండ్లకు కనిపి స్తున్న అభివృద్దిని చూసి ఓటు వేసి అండగా నిలవాలి అన్నారు.

# కలాంకు ఘన నివాళులు

**టీ వీడియో, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**
ఏపీజే. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రేమ్ టైలర్ నానమోని మన్నెం ఆధ్వర్యంలో ఆదివారం అబ్దుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా ఫోటోకు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలాం 2002లో పాలక భారతీయ జనతా పార్టీ అప్పటి ప్రతిపక్ష భారత జాతీయ కాంగ్రెస్ రెండింటి మద్దతుతో భారతదేశ 11వ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు . ప్రెసిడెంట్ అని విస్తృతంగా సూచించబడ్డాడు. అతను ఒకే పదవీకాలం తర్వాత విద్య, రచన ప్రజా సేవకు సంబంధించిన తన పౌర జీవితానికి తిరిగి వచ్చాడు. అతను భారతదేశ అత్యున్నత పౌర గౌరవం భారతరత్నతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, సి కుర్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.




# జనగామ సస్పెన్స్‌కు తెరదించిన సీఎం కేసీఆర్

- పల్లాకు బీఫామ్

**టీ మీడియా, అక్టోబర్ 15, జనగామ**



అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేరు ఖరారైంది. పల్లాకు బీఫామ్ అందించారు ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్. జనగామ టికెట్ ఎవరికనేదానిపై ఆఖరి నిమిషం వరకూ ఉత్కంఠ నెలకొంది. ఇటీవల ప్రకటించిన 115 మంది అభ్యర్థుల జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పేరు లేకపోవడం తెలిసిందే. ముత్తిరెడ్డిని బుజ్జగించి పల్లాకు టికెట్ ఇచ్చారు కేసీఆర్. మరో వైపు కాంగ్రెస్ నుంచి పొన్నాల బీఆర్ఎస్‌లో చేరడంతో టికెట్‌పై చివరి నిమిషం వరకు ఉత్కంఠ నెలకొంది. చివరికి పల్లాకే టికెట్ ఇవ్వడంతో గత కొంతకాలంగా ఈ విషయంలో నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య ఆదివారం మధ్యాహ్నం సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలుసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జనగామ అసెంబ్లీ నియోజకవర్గంపై అందరి ఫోకస్ నెలకొంది. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ నిర్వహించి, డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# ఉషన్నపల్లిని కొత్త గ్రామపంచాయతీగా చేసే బాధ్యత నాది

- విజయ రమణారావు

**టీ మీడియా, అక్టోబర్ 15, పెద్దపల్లి బ్యూరో :**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్న పల్లెలో విజ్జన్న గడపగడపకు యాత్రలో భాగంగా సాయంత్రం ఉషన్న పల్లె గ్రామాన్ని పర్యటించారు. గ్రామ మహిళలు మంగళ హారతులతో కళాకారులచే డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు విశేష జనసంద్రంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ మహిళలకు మొదటిరోజు ఆడే ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఉషన్న పల్లి గ్రామపంచాయతీ గత కొన్ని సంవత్సరాల క్రితమే కావాలి కానీ ఇక్కడున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అప్లికేషన్ లెటర్ ప్రభుత్వానికి పంపియక ఆగిపోయిందని కేటీఆర్ పెద్దపల్లి సభలో ఊషన్నపల్లె గ్రామాన్ని కొత్త గ్రామంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ కేటీఆర్ తలుచుకుంటే ఒకే ఒక్క రోజులో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయవచ్చని కొత్త మండలాలను ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వం గ్రామాన్ని ఎందుకు ఆపుతున్నారని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని పెద్దపల్లిలో గెలిచేది విజ్జన్న అని గెలిచిన నెల రోజుల తర్వాత ఈ ఉషన్నపల్లి ని కొత్త గ్రామపంచాయతీ గా ప్రోసిడింగ్ లెటర్ తీసుకొచ్చి మీ ఆంజనేయస్వామి గుడి ముందు మీ అందరి సమక్షంలో ఇస్తానని చెప్పడం జరిగింది. అలాగే కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల గురించి మహిళలకు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజనవేణ సదయ్య, ఉషన్న పల్లిగ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు మధుకర్. ఉపాధ్యక్షులు అనుముల రాజిరెడ్డి. మాజీ సర్పంచ్ లు మాదాసి సతీష్. తుల మనోహర్ రావు.యూత్ అధ్యక్షులు నోముల కిరణ్. నాయకులు ముస్కు డిగ్రీ తిరుపతి. చీర ఓదెలు. అల్లం దేవేందర్. బంగారు రమేష్. రణవేణ శ్రీనివాస్. ఆవుల సాయి. గోనె దేవేందర్. మంద రాజిరెడ్డి .ఆవుల రామన్న. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# ప్రజారంజక పాలన కెసిఆర్ కే సాధ్యం

- జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

**టీ మీడియా, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**



రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఆదివారం ప్రకటించిన బారసా మేనిఫెస్టో పేద మధ్య తరగతి అన్ని వర్గాల ప్రజలకు అనుగుణగా ఉందని తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి కాబోయే ముఖ్యమంత్రి కెసిఆర్ అని వనపర్ జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు.

1. కెసిఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా కార్యక్రమం వందకు వందశాతం ప్రీమియం చెల్లించి రైతు బీమా తరహాలో కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా (తెల్ల రేషన్ కార్డు హోల్డ్స్ అందరికి) 5 లక్షల రూపాయలు రైతు బీమా తరహాలో అందరికీ వస్తుంది. జూన్ తర్వాత అందుబాటులోకి వస్తుంది.
2. అన్నపూర్ణ పథకం
ప్రతి రేషన్ కార్డు హోల్డర్ కు సన్నబియ్యం.3. ఆసరా పెన్షన్ 5000 రూపాయలు( మార్చి తర్వాత మూడు వేల రూపాయలు,తర్వాత ప్రతి సంవత్సరం 500 రూపాయలు పెంచుతూ 5000 రూపాయలు తీసుకోబోతారు).
4.దివ్యాంగులకు పెన్షన్ 4016 నుండి మొదటి సంవత్సరం 5016లకు తర్వాత పది సంవత్సరం 300 పెంచుతూ 6016 లే తీసుకపోతాము.
5. రైతు బంధు పథకం
(మొదటి సంవత్సరం 12000 తర్వాత సంవత్సరం 14000 అలా పెంచుకుంటూ 16,000 వరకు తీసుకొని పోతారు)
16 వేల రూపాయలు ప్రతి సంవత్సరం .6. సౌభాగ్య లక్ష్మి
అర్హులైన పేద మహిళలకు 3000 రూపాయలు.
7. అర్హులైన పేద పేదవారికి గ్యాస్ సిలిండర్లు 400 రూపాయలకు అందజేస్తాం దీనిలో విలేకరులకు కూడా రిపోర్టర్లకు గ్యాస్ సిలిండర్లు అందజేస్తాం.
8. ఆరోగ్యశ్రీ యొక్క గరిష్ట ఇన్సూరెన్స్ 15 లక్షల రూపాయలు వరకు పెంపు.
దీనిలో జర్నలిస్టులకు విలేకరులకు మీ యొక్క యాజమాన్యాలతో మాట్లాడి మీరు కొంత కాంట్రిబ్యూట్ చేస్తే మిగిలిన గవర్నమెంట్ వేసి ఉద్యోగులకు ఇచ్చే విధంగా కార్పొరేట్ హాస్పిటల్ ట్రీట్మెంట్ ఇచ్చే విధంగా సదుపాయం.
9. అగ్రవర్ణ పేదలకు 119 రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రతి నియోజకవర్గానికి ఒకటి అన్నారు.

# మండల బూతు స్థాయి సమావేశాలు

- రఘు ను భారీ మెజారిటీతో గెలిపించండి
- వెంకన్న



**టి మీడియా, అక్టోబర్ 15, ఉమ్మడి మేళ్ళ చెరువు :**
సూర్యాపేట జిల్లా మేళ్ళ చెరువు, చింతల పాలెం మండల కేంద్రాలలో ఓజో ఫౌండేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అనేక గ్రామాల నుంచి వచ్చిన గ్రామ యువతతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఓజో ఫౌండేషన్ ఇన్చార్జి కుక్కల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. జరగబోయే ఎలక్షన్లలో పిల్లుట్ల రఘు గెలుపుకు విధి విధానాలు ఖరారు చేసుకుని ముందుకు సాగుతామని, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ పార్టీలలో ఉన్నవారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారని, మిగతా వారికి ఆ పథకాలు అందని ద్రాక్షలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ టికెట్లు మాకే అని కొంతమంది నాయకులు పార్టీలలో పుట్టినట్లు, ప్రభుత్వం అందించే పథకలు, అభివృద్ధి పనులను పార్టీలే ఇస్తున్నట్లు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, పార్టీలు ప్రజల స్వేచ్ఛను కోల్పోయేలా చేసి వారి మధ్యలో గొడవలు పెడుతున్నాయి. అది చూసి చలించిపోయి పిల్లుట్ల రఘున్న ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం చేశాడు అని, సింహం గుర్తుకు ఓటు వేసి ప్రజలు తమ అభిమాన నాయకుడు పిల్లుట్ల రఘున్నను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పార్టీలలో లేకపోయినా పేదల అభ్యున్నతి,అభివృద్ధి కి గొప్పగా తోడ్పాటును అందిస్తాడని కుక్కల వెంకన్న అన్నారు..పిల్లుట్ల రఘు సింహం గుర్తుతో సింగల్ గా వస్తున్నాడని, ప్రధాన పార్టీలన్ని ఒక్కటైనా పిల్లుట్ల రఘున్న గెలుపు ఎదురులేదని, గత మూడు సంవత్సరాలుగా పిల్లుట్ల రఘున్న చేసిన సేవా కార్యక్రమాలు నియోజవర్గంలో ప్రతి ఇంటికి ప్రతి గడపకు అందాయి.. ప్రజలు కూడా ఆలోచించి మంచి మనసున్న, స్థానికుడు,నిస్వార్ధ సేవకుడు మన రఘును అత్యధిక మెజారిటీతో గెలిపించండని, తెలియజేశారు. ఈ బూతు స్థాయి సమావేశంలో ఓజో ఫౌండేషన్ అభిమానులు, సభ్యులు, బూతు స్థాయి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివ సాయి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి




**టీ మీడియా, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**
భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం పెబ్బేరు మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, చెలిమిల్ల శ్రీ వేణు గోపాల్ స్వామి ఆలయం దగ్గర శివ సాయి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి హాజరై అక్కడ ఏర్పాటు చేసిన ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని ఆయన గుర్తు చేశారు . దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం తన జీవితాన్ని త్యాగం చేసినమహనీయుడని, జీవితమంతా ఇస్రోకు అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. దేశ అత్యున్నత పదవిని చేపట్టినా సామాన్య మానవుడిలా జీవితం గడిపిన మహోన్నత వ్యక్తి కలాం అని ఆయన వివరించారు. అంతటి మహనీయుడు జయంతి సందర్భంగా శివ సాయి యూత్ సభ్యులు దాదాపుగా 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు .ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డా. జి.చిన్నారెడ్డి సోదరీమణి అకాల మరణం

**టీ మీడియా అక్టోబర్ 15, అడ్డాకుల:**



కందూరు గ్రామానికి చెందిన విజయమ్మ, మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.జి.చిన్నారెడ్డి సోదరీమణి, అనారోగ్య రిత్య ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన విషయం ఇప్పుడే తెలిసింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి స్వగ్రామానికి కందూరు గ్రామానికి ఈరోజు మధ్యాహ్నం 12 గం. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి డాక్టర్ జి. చిన్నా రెడ్డి ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్.జి. ఆదిత్య రెడ్డి పాల్గొంటారు.

# అలల తాకిడికి యువతి మృతి

- వాడరేవు సముద్ర తీరంలో ఘటన

**టి మీడియా, అక్టోబర్ 15,చీరాల :**



వాడరేవు సముద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపేందుకు వచ్చిన ఓ యువతి కుటుంబ సభ్యులు చూస్తుండగానే అలల తాకిడికి తట్టుకోలేక మృతి చెందింది. ఈ ఘటన చీరాల మండలం వాడరేవు సముద్రతీరంలో ఆదివారం జరిగింది. అందిన వివరాల మేరకు.. హైదరాబాదులోని నాంపల్లికి చెందిన సమియా (24) అనే యువతీ కుటుంబ సభ్యులతో కలసి సముద్ర స్నానం చేస్తుండగా ఒకసారిగా అలల తాకిడి పెరి గింది. దీంతో అలల ప్రభావంతో సమియాకు ఊపిరాడక అపస్మార్క స్థితిలోకి చేరుకుంది. కుటుంబ సభ్యుల ఒడ్డుకు చేర్చినప్పటికీ ఆపాటికి ఆమె మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మొదలహొన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతురాలి బాబాయి హుస్సేన్ నుండి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

# హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మొదటి జాబితాలోనే గద్వాల్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరిత తిరుపతయ్య ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు డైనమిక్ లీడర్ కాబోయే ఎమ్మెల్యే అభివృద్ధికి బాటలు వేయబోయే సరిత తిరుపతయ్య కి శుభాభినందనలు తెలిపారు.



# వైభవంగా మొదలైన దేవి నవరాత్రి ఉత్సవాలు

**టి మీడియా, అక్టోబర్ 15, ఓదెల :**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లో ని అన్ని గ్రామాలతో పాటు పొత్కపల్లి గ్రామంలో మొదలైన దేవి శోభాయాత్ర మొదటి రోజు అమ్మవారికి స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా భవాని కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం, మహిళలు కోలాటలాడుతూ ఆటపాటలతో అమ్మవారిని అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రెడ్డి స్వరూప - శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ ఆళ్ల సుమన్ రెడ్డి, వార్డు మెంబర్ గొడుగు ఐలయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, మాజీ మండల బిజెపి అధ్యక్షులు శనగరపు రమేష్, డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్, అమ్మవారి విగ్రహ దాత ఆళ్ల కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామంలోని దేవి భక్తులు యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టీ మీడియా, అక్టోబర్ 15, కూసుమంచి :**
తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత బాల్యమంతా స్కూల్లోనే గడుస్తుంది. అలాంటి బాల్య వయసులో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 37 సంవత్సరాల తర్వాత ఒకచోట ఏకమై వారి మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఎంతో ప్రేమ అభిమానాలతో చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటూ పలకరించుకుంటూ వారి అనుభవాలను ప్రస్తుతం ఉన్న వారి పరిస్థితిని ఒకరినొకరు తెలుపుకుంటూ ఎంతో ఆనంద పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది కూసుమంచి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో 1985, 86 పదో తరగతి చదివిన విద్యార్థులు అంత ఏకమయ్యారు. 37 సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులు కలవటం వారి మనసులో ఉన్న భావాలను ఒకరినొకరు పంచుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు. మొదట అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎంతో ఘనంగా సన్మానించిన అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ గత మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. కొందరు అప్పటి చదివిన విద్యార్థులు కుటుంబంతో సహా హాజరై సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామారావు విశాలక్ష్మి పి ఈ టి సత్తిరెడ్డి క్రాఫ్ట్ టీచర్ బుచ్చిరెడ్డి విద్యార్థులు డి వి రమణ ఏ వీరస్వామి జి దుర్గయ్య బానోతు రాంబాబు కూరపాటి సుధాకర్ ఏ వెంకటేశ్వర్లు సిహెచ్ రమేష్ వెంకయ్య భగవాన్ దాస్ శ్రీనివాస్ రెడ్డి పప్పుల శ్రీనివాసరావు అంతోటి వెంకన్న వెంగళరావు నరసింహారావు మందులు వీరస్వామి మందుల ఎల్లయ్య లతా రాధా సావిత్రి సులోచన తదితరులు పాల్గొన్నారు.



# హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**
అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ శాసనసభ్యులు కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ని నియమించిన సందర్భంగా శాంతినగర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బాణసంచా కాల్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, డిసిసి జనరల్ సెక్రెటరీ జగన్ గౌడ్, పీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవేంద్ర, ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానంద రెడ్డి, వడ్డేపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ కాంత్, పచ్చర్ల కుమార్ సాయి, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం శాంతినగర్ లోని క్యాంప్ కార్యాలయానికి చేరుకొని తిరుపతయ్య బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకోని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెయింటర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**టీ మీడియా, అక్టోబర్ 15, పెబ్బేరు:**
పెబ్బేరు మార్కెట్ యార్డులో ఆదివారము పెయింటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుమ్మడం శాంతన్న, అధ్యక్షులుగా దేవరపల్లి విజయ్, ఉపాధ్యక్షుడు గంధం శివ, ప్రధాన కార్యదర్శి కేశపాగ నారాయణ, సహాయ కార్యదర్శి పరశు రాం, కోశాధికారి మహమ్మద్, రాజు, ప్రచార కార్యదర్శి రాజేష్ ,కార్యవర్గ సభ్యులుగా శ్రీను, ఎల్ల స్వామి, విష్ణు ,శంకర్, నరసింహ, భాస్కర్ తదితరులు ఎంపికయ్యారు.



# సతీసమేతంగా ప్రగతి భవన్‌కు పొన్నాల

- సాదరంగా ఆహ్వానించిన సీఎం కేసీఆర్

**టి మీడియా, అక్టోబర్ 15,హైదరాబాద్ :**
సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. నిన్న పొన్నాల ఇంటికి వెళ్లిన మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి రావాలంటూ ఆయనను ఆహ్వానించారు. అయితే, తాను ముందుగా సీఎం కేసీఆర్ తో మాట్లాడాల్సి ఉందని, ఆ తర్వాతే నిర్ణయం తీసుకుంటానని పొన్నాల చెప్పారు. చెప్పినట్టుగానే ఇవాళ ఆయన సీఎం కేసీఆర్ ను కలిశారు. తన అర్ధాంగితో కలిసి పొన్నాల నేడు ప్రగతి భవన్ కు విచ్చేశారు. పొన్నాల దంపతులను సీఎం కేసీఆర్ సాదరంగా ఆహ్వానించారు. వారితో సమావేశమై యోగక్షేమాలు తెలుసుకున్నారు. పొన్నాలతో కాసేపు ముచ్చటించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కె.కేశవరావు, దాసోజు శ్రవణ్ కూడా పాల్గొన్నారు. కేటీఆర్ ప్రతిపాదనకు పొన్నాల సానుకూలంగానే స్పందించారన్న నేపథ్యంలో, రేపటి జనగామ సభలో ఆయన గులాబీ కండువా కప్పుకునే అవకాశాలున్నాయి.





# బిఆర్ఎస్ కు భారీ షాక్

**టీ మీడియా, అక్టోబర్ 15, పెద్దపల్లి బ్యూరో :**
కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కేడీసీసీ జిల్లా బ్యాంక్ డైరెక్టర్, సుల్తానాబాద్ పాక్స్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మరియు %ూాజూ% డైరెక్టర్లు సుల్తానాబాద్ కు చెందిన శ్రీగిరి శ్రీనివాస్ (కేడీసీసీ జిల్లా బ్యాంక్ డైరెక్టర్, సుల్తానాబాద్ %ూాజూ% చైర్మన్) సుల్తానాబాద్ %ూాజూ% సింగిల్ విండో డైరెక్టర్లు కూకట్ల ఓదెలు, మేకల రాజయ్య, బండ గోపాల్ యాదవ్, పోతర్ల కమలమ్మ -రాజయ్య గార్లు మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారావేణి లచ్చయ్య యాదవ్ (మాజీ వార్డు సభ్యులు, పూసాల) పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే మా విజయం

**మేనిఫెస్టో పై కార్యకర్తల్లో సంబరాలు**

**టీ మీడియా, అక్టోబర్ 15, అశ్వరావుపేట :**
నియోజవర్గ కేంద్రమైన అశ్వరావుపేటలో ఆదివారం హైదరాబాద్ ప్రగతి భవన్ లో ఎన్నికల మేనిఫెస్టోని కెసిఆర్ ప్రకటించడం,బారస అభ్యర్థిగా మెచ్చా కి బీఫామ్ అందించిన సందర్భంగా కార్యకర్తలు నాయకులు స్థానిక రింగ్ రోడ్ నందుగల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి లిస్టు లోనే మెచ్చ కి బీఫామ్ ఇచ్చినందుకు సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినా నాటి నుండి ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అని మూడోసారి కూడా ఆయనే ముఖ్యమంత్రి కావడం తధ్యమని, అత్యధిక మెజార్టీతో మెచ్చ నాగేశ్వరావు ను గెలిపించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి,మండల నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి ,కాసాని చంద్రమోహన్,తాడేపల్లి రవి, సత్యవరపు సంపూర్ణ, నందికోల వెంకన్న బాబు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## న్యాయానికి సంకెళ్లు పేరిట మరో విన్నూత నిరసన

- రాజారెడ్డి టిడిపి సీనియర్ నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 15, అడ్డాకుల :**
చంద్రబాబు అరెస్టుకు నిరసనగా న్యాయానికి సంకెళ్లు పేరిట కనుమనూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజారెడ్డి చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. న్యాయానికి సంకెళ్లు పేరిట నిరసన చేపట్టాలని పిలుపునిచ్చిన నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజారెడ్డి, జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చేతులకు తాడుతో రిబ్బన్ కట్టుకొని సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు,, న్యాయాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశాడు. రాజారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును ఏపీ ప్రభుత్వం అక్రమ అరెస్టు సందర్భంగా చేసిన విన్నుత నిరసనకు ప్రముఖ సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయండి అంటూ పిలుపునిచ్చారు. ధర్మ పోరాటానికి మద్దతుగా నిలవాలని లోకేష్ పిలుపనివ్వడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు, రాజమండ్రి ప్రభుత్వ వైద్యుల మెడికల్ రిపోర్టు ఇప్పుడు సంచలనం రేపుతుంది. మెడికల్ రిపోర్ట్ ను బయట పెట్టకుండా ఇప్పటివరకు, అంతా బాగుందంటూ చెప్పుకొచ్చిన జైలు అధికారులు, దానికి భిన్నంగా రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నివేదిక, చేతులు, మొహంతో పాటు ఇతర, శరీర భాగంలో దద్దుర్లు, స్కిన్ ఎలర్జీ ఉన్నట్లు నిర్ధారణ. తీవ్రమైన ఎండల కారణంగా కొద్ది రోజులుగా డి ఐడ్రేషన్ తో చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారని, తేల్చిన ప్రభుత్వ వైద్యులు డి ఐ డ్రేషన్ కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చల్లని వాతావరం ఉండేలా ఏర్పాట్లు చేయాలని నివేదికలో స్పష్టంగా సూచించబడింది. చంద్రబాబుకి హైపర్, ట్రోఫిక్ కార్డియో, మైయోపతి సమస్య ఉందంటున్న వ్యక్తిగత వైద్యులు. ఈ సమస్య కారణంగా డి హైడ్రేషన్ తో గుండెపైన ప్రభావం పడే అవకాశంఉందని వ్యక్తిగత వైద్యులు ఆందోళన చేస్తున్నారు.





# బాలత్రిపురసుందరీదేవిగా దుర్గమ్మ

- తొలిదర్శనం చేసుకున్న గవర్నర్

**టి మీడియా, అక్టోబర్ 15,విజయవాడ :**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. ఆదివారం బెజవాడ దుర్గమ్మ బాలత్రిపురసుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులు దుర్గమ్మను తొలి దర్శనం చేసుకున్నారు. గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. ఇంద్రకీలాద్రిపై ఈ నెల 23 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. దుర్గమ్మ ఈ ఏడాది తొమ్మిది రోజుల్లోనే పది అవతారాల్లో దర్శనమివ్వనున్నారు. ఆదివారం కావడంతో దుర్గమ్మ గుడికి భక్తులు పోటెత్తారు. ఎక్కడికక్కడ పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా చర్యలు చేపట్టారు. ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.దుర్గమ్మను ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈవో కె.ఎస్.రామారావు, ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, వైదిక కమిటీ సభ్యులు గవర్నర్ దంపతులతోపాటు ఉన్నారు. గవర్నర్ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈవో ఛైర్మన్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రంను అందించారు.







## మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు బిఆర్ఎస్‌లో చేరికలు

**టీ మీడియా, అక్టోబర్ 15, ఖిల్లా ఘనపురం :**
ఖిల్లాఘణపురం మండలం సల్కెలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, వార్డు మెంబర్ నర్సింహులు, అంజనేయులు, దేవేందర్, సంపంగి రాములు, మంగనూరు అంజనేయులు తదితరులు బీఆర్ఎస్ లో చేరిక. హైదరాబాద్ లోని తన నివాసంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



# మానవత్వం చాటుకున్న సామాజిక వేత్త

- పేదలకు దుస్తులు పంపిణీ చేసిన కృష్ణారెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 15, పెబ్బేరు:**
పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఎన్ కృష్ణారెడ్డి ప్రతి సంవత్సరం రెండుసార్లు దసరా ఉగాది పండుగలకు గ్రామంలోని వికలాంగులకు వయో వృద్ధులకు నిరుపేదలకు చీరలు దుస్తుల పంపిణీ చేస్తారు. అందులో భాగంగా ఆదివారం గ్రామంలోని నిరుపేదలకు దసరా కానుకగా 65 మందికి చీరలు దుస్తులను పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఏ అవసరం వచ్చినా తన సహకారం గ్రామస్తులకు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రతీ సంవత్సరానికి దసరా ఉగాది సందర్భంగా రెండుసార్లు నిరుపేద కుటుంబాలకు పెళ్లి పేరంటాలకు నిరుపేదలకు గ్రామంలో తన వంతు సహాయం చేస్తూన్నామన్నారు. దీంతో గ్రామంలో మానవత్వం చాటుకున్న మనసున్న మారాజుగా పేరొందారు కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో జయంత్ రెడ్డి, ఎరుకల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, కావలి భాస్కర్, భోజన్న, బాలరాజు, నాగరాజు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేద మహిళలు పాల్గొన్నారు.



## తాండూర్ మండల కేంద్రంలో హస్తం హర్షం

**టీ మీడియా, అక్టోబర్ 15, తాండూర్ :**
మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి కి బెల్లంపల్లి నుండి కాంగ్రెస్ టికెట్ అధిష్టానం అధికారికంగా ఆదివారం ఉదయం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా తాండూర్ మండల అధ్యక్షులు ఎండీ ఈసా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిమానులు కార్యకర్తలు 120మందితో పాల్గొని టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## నిరుద్యోగ విద్యార్థి ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలే

- మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జి.బాలరాజ్

**టీ మీడియా, అక్టోబర్ 15, అడ్డాకుల:**
ఉద్యమంలో అమరవీరుల పాడేమోసి సాధించుకున్న స్వరాష్ట్రంలో కూడా ఇంకా అవే ఆర్తనాదాలు 40 వేల టీచర్ పోస్టు ఖాళీలు అని లెక్కలు చెపుతుంటే కేవలం 5 వేల పోస్టులు వేసి చేతులు దులుపుకునే దుస్థితి కొన్ని జిల్లాలలో ఏకంగా సున్న పోస్టులలో నోటిఫికేషన్ ఇవ్వడం కేసిఆర్ కే చెల్లింది. ఉద్యోగాలు ఇస్తే వారికి నెల నెల జీతాలు ఎక్కడినుంచి తెచ్చి ఇవ్వాలి అనే ఈ ప్రభుత్వం మరీ ఈ రోజు ప్రకటించ బోయే మానిఫెస్టో లో ఆచరణ సాధ్యం కాని హామీలు ఎలా అమలు చేస్తారు గతంలో ఇచ్చిన హామీ నిరుద్యోగ బృతి, దళితులకు మూడెకరాలు, ఆరోగ్య శ్రీ మొత్తానికే పడకేసింది డబల్ బెడ్రూం లు, సొంత జాగ ఉంటే 3 లక్షలు, వడ్డి లకే సరిపోయిన ఋణ మాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే అన్నింటిలో ఫెయిల్ ఇప్పుడు కేసిఆర్ పంచభక్ష పరమాన్నం పెడతాము అని చెప్పిన కూడా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కాబట్టి వస్తుంది. కాంగ్రెస్ ఇస్తుంది. కాంగ్రెస్ ను ఆదరించి గెలిపిదాం.





## కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 15, ఖిల్లా ఘనపురం:**
తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించిన మొదటి నుండి కల్వకుంట చంద్రశేఖర రావుతో వెన్నంటి ఉండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంలోనూ, సాధించిన తెలంగాణలో బంగారు తెలంగాణగా అభివృద్ధి సాధించడంలోనూ కెసిఆర్ కు వెన్నంటి ఉండి అభివృద్ధి పథంలో వనపర్తిని కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల తో పోటీపడుతూ వనపర్తి ని జిల్లాగా మార్చి ఎంతో అభివృద్ధి సాధించిన మా ప్రియతమ నేత వనపర్తి అభివృద్ధి ప్రదాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి బీఫారం ఇచ్చిన కెసిఆర్ కి ఘనపురం మండల బిఆర్ఎస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, పెద్ద ఆంజనేయులు గౌడ్, భూమయ్య, బుచ్చిబాబు గౌడ్, చిన్న ఆంజనేయులు గౌడ్, బాల్ రెడ్డి, రామచంద్రి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘానికి స్థలం, కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ

- జడ్పిటిసి ఎన్. రాజశేఖర్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 15, అడ్డాకుల:**
అడ్డాకుల మండలఎరుకల సంఘానికి స్థలం, కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, హామీ ఇచ్చిన నేపథ్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి, అడ్డాకుల జడ్పిటిసి ఎన్. రాజశేఖర్ రెడ్డి కి, ఎంపీపీ దోనూరు నాగార్జున రెడ్డికి, ప్రభుత్వానికి రుణపడి ఉంటాం అని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలసరి బాలరాజ్ అన్నారు. మండల అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ ఆధ్వర్యంలో అడ్డాకుల మండలంలో ఏకలవ్య భవనం కేటాయించాలని అడ్డాకుల జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జున రెడ్డికి మా ఎరుకల కులస్తుల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం లేనందున చాలా ఇబ్బందులకు గురవుతుంది కాబట్టి మాపై దయ ఉంచి స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరగా ఆదివారం నాడు తప్పకుండా మీ ఎరుకల సంఘానికి స్థలంతో పాటు ఏకలవ్య భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలసరి బాలరాజు ఎంపీపీకి, జెడ్పిటిసి కి మా సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సంఘం తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలసరి బాలరాజ్,, మండల అధ్యక్షులు మంగరాయి వెంకటేష్,, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు కలిసి విన్నవించుకున్నారు.



# ఘనంగా డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం జయంతి




**టీ మీడియా, అక్టోబర్ 15, పెబ్బేరు:**
శాస్త్రవేత్త భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అఫ్రోజ్ మాట్లాడుతూ శాస్త్రవేత్త మాజీ రాష్ట్ర పతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అబ్దుల్ కలాం యువతకు మార్గ నిర్దేశకుడు జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశభక్తులు, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ మస్తాన్, ఆమెర్, ఎంఐఎం నాయకుడు అక్బర్, ఆవేజ్, వాసీం ,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్‌కప్ నుంచి శ్రీలంక కెప్టెన్ ఔట్

**టి మీడియా, అక్టోబర్ 15,హైదరాబాద్ :**
వన్డే ప్రపంచకప్-2023లో శ్రీలంకకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ దసున్ షనక గాయం కారణంగా టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లన్నింటికీ దూరమయ్యాడు. అతడు తొడ కండరాల గాయంతో వన్డే ప్రపంచకప్ 2023 నుంచి తప్పుకున్నాడు. ఈ విషయాన్ని శ్రీలంక క్రికెట్ బోర్డు అధికారికంగా ధృవీకరించింది. ఈ మెగా టోర్నీలో భాగంగా అక్టోబర్ 10న హైదరాబాద్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షనక కుడి తొడకు గాయమైంది .అతడు కోలుకోవడానికి దాదాపు 3 నుంచి 4 వారాల సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అతడు ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకున్నాడు. అతడి స్థానాన్ని ఆల్‌రౌండర్ కరుణరత్నేతో శ్రీలంక క్రికెట్ భర్తీ చేసింది.






## బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**టీ మీడియా, అక్టోబర్ 15, బెల్లంపల్లి :**
బెల్లంపల్లి నియోజకవర్గ తాండూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో సందర్భంగా తాండూరు చౌరస్తాలో బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అండగా ఉంటుందని ప్రజలు ఉద్దేశించి మేనిఫెస్టో లోని విషయాలను వివరించారు. ప్రజలు కచ్చితంగా టిఆర్ఎస్ కే ఓటు వేసి గెలిపించాలని మరే పార్టీలు ఇచ్చే హామీలను నమ్మవద్దని కెసిఆర్ ప్రభుత్వమే రావాలని ప్రజలనుదేశించి మాట్లాడారు.

## బిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు

**టీ మీడియా, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట మున్సిపాలిటి కేంద్రంలోని చౌరస్తాలో ఆదివారం సాయంత్రం పట్టణ టిఆర్ఎస్ శ్రేణులు మండల బిఆర్ఎస్ శ్రేణులు,మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొని సిఎం కేసీఆర్ ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా మేనిఫెస్టో ప్రకటించడంపై దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి సిఎం కేసీఆర్ మరోసారి బిఫామ్ అందించడంతో తెలంగాణ చౌరస్తా వద్ద బాణసంచా పేల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న

- టిఎంఆర్ యువసేన నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ విభూది నారాయణ కూతురు పుట్టు చీర కార్యక్రమంలో ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో మెగా రెడ్డి తరపున పాల్గొన స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవి యాదవ్, టిఎంఆర్ యువసేన నాయకులు నందిపేట తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మేనిఫెస్టో

## ఉద్యోగులకు ఓపీఎస్‌పై భరోసా

**అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత**

**-ఆరోగ్య శ్రీ 15 లక్షలకు పెంపు**

**-400 కే గ్యాస్ సిలిండర్**

**టి మీడియా, అక్టోబర్ 15,హైదరాబాద్:**

అందుకే తెలంగాణ ప్రభుత్వం ఏం చేయాలి? ఆచర ణాత్మక విధానం ఏది అవలంబించాలనేదానిపై సాధ్యాసాధ్యాలు స్టడీ చేయడానికి ఉన్నతాధికారుల కమిటీ నియమించి.. ఆ రిపోర్టు ఆధారంగా నిర్ణయం తీసుకుంటాం.

అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత
పట్టాదారుడు అయితే భూమిని అమ్ముకునే అవకాశం ఉంది. కొన్ని చోట్ల రాళ్లు గుట్టలు ఉన్న దగ్గర కూడా కోట్ల రూపాయల డిమాండ్ ఉంది. అటువంటి చోట భూములు అమ్ముకుంటే మరోచోట పదెకరాలు కొనుకుంటున్నారు. కానీ వీళ్లకు అలాంటి సదుపాయం లేదు. దాన్ని రిలీవ్ చేయాలని దళిత సోదరులు కోరుతున్నారు. ఈ అసైన్డ్ భూములపై కూడా పార్టీలతో సంబంధం లేకుండా దళిత ప్రజాప్రతినిధులు అందర్నీ సమావేశపరిచి ఒక పాలసీ రూపొందించి.. అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేసి.. మామూలు పట్టాదారుల్లా హక్కులు కల్పించే ప్రయత్నం బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుంది.

అగ్రవర్ణ పేదలకు 119 గురుకులాలు
46 లక్షల మంది స్వశక్తి మహిళా గ్రూపులో సభ్యులుగా ఉన్నారు. పక్కా భవనాలు లేని గ్రూపులకు ప్రభుత్వమే విడతలవారీగా భవనాలు కట్టిస్తాం.

హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు
హైదరాబాద్‌లో ఇంకా ఖాళీ ప్రదేశాలు ఉన్నాయి. ఇప్పటికే కట్టిన కాలనీల్లో కూడా మరిన్ని ఇండ్లు కట్టేందుకు ప్రదేశాలు ఉన్నాయి. వీటన్నింటినీ చూసుకుని హైదరాబాద్‌లో మరో లక్ష బెడ్రూం ఇండ్లు కట్టాలని నిర్ణయించాం. ఇండ్లు ఉన్నవారికి గృహలక్ష్మీ కొనసాగిస్తూనే.. ఇండ్ల స్థలాలు లేనివారికి జాగాలు కూడా ప్రభుత్వమే సమకూర్చాలని నిర్ణయించుకున్నాం.

ఆరోగ్య శ్రీ 15 లక్షలకు పెంపు
ఆరోగ్య శ్రీ పరిధిని రూ.15లక్షలకు పెంచుతాం. జర్నలిస్టులకు రూ.15లక్షల వరకు ఉచిత వైద్య సేవలు. దీనికి కేసీఆర్ ఆరోగ్య రక్ష అని పార్టీ వాళ్లు పేరు పెట్టారు.
జర్నలిస్టులకు కూడా 400 కే గ్యాస్ సిలిండర్
జర్నలిస్టులకు కూడా వాళ్ల ఆదాయంతో సంబంధం లేకుండా రూ.400కే గ్యాస్ సిలిండర్ అందజేస్తాం. అక్రిడేషన్ ఉన్న జర్నిలిస్టులు అందరికీ 400 కే సిలిండర్ అందజేస్తాం

పేద మహిళలకు 400కే గ్యాస్ సిలిండర్
అంతర్జాతీయ విపణిలో ముడిచమురు ధరలు, గ్యాస్ ధరలు తగ్గినా కేంద్ర ప్రభుత్వాలు ప్రజలపై అడ్డగోలు భారం మోపుతుంది. తెలంగాణలో చాలామంది మళ్లీ గ్యాస్ స్టవ్‌లు మానేసి కట్టెల పొయ్యిలు వాడుతున్నారు. ఈ బాధలు పోవాల్సి ఉంది. అందుకే అర్హులైన మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందజేయాలని నిర్ణయించాం.

పేద మహిళలకు రూ.3వేల గౌరవ భృతి
సౌభాగ్యలక్ష్మీ పథకం కింద బీపీఎల్ కింద ఉన్న పేద మహిళలకు రూ.3వేల గౌరవ భృతి

రైతుబంధ 16 వేలకు పెంపు
మొదటి సంవత్సరం రూ.12వేలకు పెంచుతాం. తర్వాత ప్రతి ఏడాది విడతలవారీగా రూ.16వేలకు పెంచుతాం

దివ్యాంగుల పెన్షన్లు రూ.6వేలకు పెంపు
దివ్యాంగులకు 4016 పెన్షన్ పెంచుకున్నాం. దాన్ని రూ.6వేలకు తీసుకెళ్తాం. మార్చి తర్వాత రూ.5వేలు చేసి.. ప్రతి సంవత్సరం 300కి పెంచుతూ ఆరు వేలకు తీసుకెళ్తాం.
ఆసరా పెన్షన్లు రూ.5వేలకు పెంపు
పదులు, వందల్లో ఉన్న పెన్షన్లలో ఉన్న స్కీంను వెయ్యిల్లోకి తీసుకెళ్లిన మొట్టమొదటి ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ అన్నారు. వెయ్యి రూపాయలతో మొదలుపెట్టి.. ఆర్థిక సౌష్టవం పెరిగిన తర్వాత 2016 చేసుకున్నాం. ఆర్థిక పరిస్థితి పెరుగుతున్న కొద్దీ పెన్షన్లను పెంచుకుంటూ పోయాం. ఇప్పుడు 5 వేలకు పెంచాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ రూ.5వేలను వెంటనే ఇవ్వం. మార్చి తర్వాత పెన్షన్‌ను రూ.3వేలు చేస్తాం. ప్రతి సంవత్సరం 500 పెంచుతూ ఐదో సంవత్సరం నిండేనాటికి రూ.5వేలకు తీసుకెళ్తాం. దీనివల్ల ప్రభుత్వంపై ఒకేసారి భారం పడదు.

రేషన్ కార్డు హోల్డర్‌కు సన్నబియ్యం
దీంతో పాటు రాష్ట్రంలో ఇంకో స్కీం తేవాలని నిర్ణయించాం. తెలంగాణలో ఆకలి పోయింది. హాస్టల్స్‌లో పిల్లలకు సన్నబియ్యం, అంగన్‌వాడీలో కూడా అందిస్తున్నాం. అన్నపూర్ణగా తయారైన రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కూడా సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. ప్రతి రేషన్ కార్డు హోల్డర్‌కు వచ్చే ఏప్రిల్, మే నుంచి సన్నబియ్యం ఇస్తాం. ఇక దొడ్డుబియ్యం బాధ ఉండదు. ఈ స్కీంకు తెలంగాణ అన్నపూర్ణ అని పేరు పెడుతున్నాం. ప్రభుత్వంలోకి రాగానే ఇంప్లీమెంట్ చేస్తాం.
రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం
ప్రజలందరికీ ఉచిత బీమా
తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 1.10 లక్షల కుటుంబాలకు 93 లక్షల పైచిలుకు రేషన్ కార్డులు ఇచ్చాం. వందకు వంద శాతం ప్రీమియం చెల్లించి రైతుబీమా తరహాలో ఈ కుటుంబాలు అన్నింటికీ కేసీఆర్ బీమా- ప్రతి ఇంటికీ ధీమా అనే పద్ధతిలో బీమా సదుపాయాన్ని కల్పించాలని నిర్ణయించాం. ఎల్ఐసీ ద్వారానే ఈ బీమా కల్పించనున్నాం. 93 లక్షల కుటుంబాలకు బీమా సదుపాయం కల్పించేందుకు ఒక్కో కుటుంబానికి రూ.3600 నుంచి రూ.4వేలు ఖర్చయ్యే అవకాశం ఉంది. అయినా సరే దీన్ని తీసుకోవాలని పార్టీ నిర్ణయించింది. ప్రభుత్వం వచ్చిన తెల్లారి నుంచి నాలుగైదు నెలల్లో దీన్ని అమలు చేస్తాం. జూన్ నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది.
మైనారిటీలకు మరిన్ని అవకాశాలు
మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. మైనారిటీలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తాం. మైనారిటీ జూనియర్ కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తాం.

## తెలంగాణ కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

-55 మందిలో 12 మంది కొత్త అభ్యర్థులు
-మైనంపల్లి కుటుంబంలో ఇద్దరికీ
టి మీడియా, అక్టోబర్ 15, హైదరాబాద్ :
సాగర్ - జయవీర్ రెడ్డి
హుజుర్ నగర్ - ఉత్తమ్ కుమార్ రెడ్డి
కోదాడ - ఉత్తమ్ పద్మావతి రెడ్డి
నల్గొండ - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
నకిరేకల్ - వేముల వీరేశం
ఆలేరు - బీర్ల ఐలయ్య
ఘన్ పూర్ - సింగాపురం ఇందిరా
నర్సంపేట - దొంతి మాధవరెడ్డి
భూపాలపల్లి - గండ్ర సత్యనారాయణ
ములుగు - సీతక్క
మధిర - భట్టి విక్రమార్క
భద్రాచలం - పొదెం వీరయ్య

## కాంగ్రెస్ గ్యారెంటీ స్కీమ్స్‌ను కాపీ కొట్టారు

**- తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

**టి మీడియా, అక్టోబర్ 15,హైదరాబాద్ :**

నవంబరు నెల 1 తేదీన పెన్షన్లు, జీతాలు ఇస్తే బీఆర్ఎస్ హామీలను ప్రజలు నమ్ముతారని అన్నారు. కాగా తమ ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని సాధ్యమయ్యే పథకాలే ఉంటారని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మానిక్ రావ్ థాక్రే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లు కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుందన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీలను బీఆర్ఎస్ కాపీ కొట్టిందని ఆరోపించారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మూడు రోజుల పర్యటన ఈ నెల 18,19,20 తేదీల్లో ఉంటుందన్నారు.

## చిలిపి పనులు వద్దు.. అడ్డంగా బుక్ చేస్తారు..

**అభ్యర్థులకు సీఎం సూచనలు**

**-51 మందికి భీపామ్ ఇచ్చిన కేసీఆర్**

**-అభ్యర్థికి రూ. 40 లక్షల చెక్కుఅందచేత**

**టి మీడియా, అక్టోబర్ 15,హైదరాబాద్:**

ఇష్యూస్ వస్తాయని అలర్ట్ చేశారు.ఇందుకు ఉదాహరణగా శ్రీనివాస్ గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ కృష్ణ మోహన్ రెడ్డితో పాటు మరికొందరి పేర్లను ప్రస్తావించారు కేసీఆర్. కొంత మంది తప్పుగా అఫిడవిట్ ఇచ్చారని కేసులు పెట్టారని, ఇలాంటి వాటిపట్ల అజాగ్రత్తగా ఉండొద్దని సూచించారు. పార్టీకి సంబంధించి న్యాయ కోవిదులు ఉన్నారని, సమస్యలుంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అంతా తమకే తెలుసునని అనుకోవద్దని హితవు చెప్పారు. ఎన్నికకు ఎన్నికకు కొత్త నిబంధనలు వస్తున్నాయని, పార్టీకి అందుబాటులో ఉన్న న్యాయవాదులను సంప్రదించి అవసరమైన సహాయం తీసుకోవాలన్నారు. అప్‌డేట్ ఓటర్ లిస్ట్ వచ్చిందన్నారు. ఇక ఇవాళ 51 మందికి భీపామ్ ఇచ్చిన కేసీఆర్.. సోమవారం కూడా బీఫామ్‌లను అందజేస్తామన్నారు. మిగిలిన అభ్యర్థులు ప్రగతి భవన్‌కు వచ్చి బీఫామ్ తీసుకోవాలన్నారు. విపక్ష నేతలు సాంకేతికంగా మనల్ని దెబ్బతీయాలని చూస్తున్నారని, ఎన్నికల ఘట్టంలో చాలా కీలకంగా వ్యవహరించాలని నేతలకు చెప్పారు కేసీఆర్. సామరస్యపూర్వకంగా సీట్ల సర్దుబాట్లు చేసుకోవాలని అభ్యర్థులకు సూచనలు చేశారు గులాబీ బాస్ కేసీఆర్. నేతలంతా కచ్చితంగా కార్యకర్తలందరినీ సంప్రదించాలన్నారు. వారికి నిరంతరం కాంటాక్ట్‌లో ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు కేసీఆర్. భీఫామ్స్ అందజేసిన అనంతరం.. ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షల చెక్కు అందజేశారు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్.
ప్రశాంత్ రెడ్డి తరపున బీఫామ్ అందుకున్న కవిత..
తెలంగాణ భవన్ వేదికగా గులాబీ దళపతి, సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థులందరికీ బీఫామ్ అందజేశారు. అయితే, వేముల ప్రశాంత్ రెడ్డి తరఫున ఎమ్మెల్సీ కవిత బీఫామ్ అందుకున్నారు. ఇటీవలే వేముల ప్రశాంత్ రెడ్డి అమ్మ చనిపోయారు. ఈ కారణంగా ఆయన రాలేకపోయారు. దాంతో వేముల ప్రశాంత్ రెడ్డి బీఫామ్‌ను కవిత అందుకున్నారు. ఇక సీఎం కేసీఆర్ తరఫున కామారెడ్డి బీఫామ్‌ను గంప గోవర్ధన్ రెడ్డి అందుకున్నారు.
పలువురు అభ్యర్థులను మార్చే యోచన
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన లిస్ట్‌లో కొందరి పేర్లను మార్చే అవకాశం కనిపిస్తోంది. ఇవాళ 51 మంది అభ్యర్థులకు మాత్రమే బీఫామ్స్ అందజేశారు కేసీఆర్. అయితే, కొందరు అభ్యర్థులను మారుస్తారనే ప్రచారం నేపథ్యంలో మిగతా అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. ముందు ప్రకటించిన వారిలో ఐదుగురు అభ్యర్థులను మార్చే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతోంది.
చిలిపి పనులు వద్దు..
బీఆర్ఎస్ అభ్యర్థులకు కేసీఆర్ కీలక సూచనలు చేశారు. అభ్యర్థులందరూ సహనంతో ప్రచారం చేయాలన్నారు. ప్రతి విషయంపై అభ్యర్థులు క్లారిటీతో ఉండాలన్నారు. చిలిపి పనులతో కొందరు అవకాశాలు కోల్పోయారని, పలువురు అభ్యర్థులనుద్దేశించి సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌పై విపక్షాలు కుట్రలు చేస్తాయని, చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థుల్లో టెన్షన్..షాకిచ్చిన కేసీఆర్

టి మీడియా, అక్టోబర్ 15,హైదరాబాద్ :
తాజాగా ప్రచారం జరుగుతోంది. ఆదివారం కేవలం 51 మందికే కేసీఆర్ బీ ఫామ్స్ అందజేశారు. మిగతా బీ ఫామ్స్ సిద్ధం కాలేదని ఆయన చెప్పడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో బీ ఫామ్ అందుకోని అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. తొలి జాబితా ప్రకటించి దాదాపు 50 రోజులు కావొస్తున్నా ఇప్పట%ఝ%కీ బీ ఫామ్స్ సిద్ధం కాలేదనడంపై పార్టీ వర్గాలు, రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యేలపై నెగెటివ్ రిపోర్టుల కారణంగా కొంతమందిని చివరి నిమిషంలో పక్కన పెట్టే అవకాశం ఉందని, అందుకే బీ ఫామ్స్ ఆపేశారని ప్రచారం జరుగుతోంది. టికెట్ దక్కలేదనే అసంతృప్తితో నేతలు పార్టీ మారే అవకాశం ఉందని, వారికి ఆ అవకాశం ఇవ్వొద్దనే ఉద్దేశంతోనే కేసీఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



## చెంప చెల్లుమనిపించే రోజులు దగ్గర పడ్డాయి...

**- డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు**

**అనకాపల్లి,అక్టోబరు,15.దేవరాపల్లి:**

కె కోటపాడు మండలలో జరుగుతున్న అభివృద్ధిని కళ్లుండి చూడలేని స్థితిలో ప్రతిపక్షాలు, పచ్చ మీడియా ఉన్నాయని, గ్రామాలలో ఇప్పటికే మొదలైన జల్ జీవన్ మిషన్ పనులు, సి.సిరోడ్లు, ఎక్కడికక్కడ తారురోడ్ల నిర్మాణాలు, బస్ స్టేషన్ ఆధునీకరణ, మండల కేంద్రంలో పార్క్ నిర్మాణం, మండల పరిషత్ భవనం, గ్రామాలలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి మాట్లాడాలంటే వాళ్లకు మనసు రాదు, రాయాలంటే పత్రికలకు చిత్తశుద్ధి లేదని మంత్రి ఎద్దేవా చేశారు.తారువ గ్రామం, కె . కోటపాడు లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో మంత్రి పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ బలోపేతం చేసేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని, మండలంలో అత్యధిక మెజారిటీ సాధిస్తామని మండల అధ్యక్షులు బూరె బాబురావు , రెడ్డి జగన్ మోహన్ తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఊరుకోటి అప్పారావు పిలుపునిచ్చారు. కరోనా కష్ట కాలంలో ప్రజలను ఆదుకున్న ఘనత, మహిళ సాధికారత దిశగా అడుగులు వేసినది సీఎం వైఎస్ జగన్నేనని అనురాధ అన్నారు. కీలపర్తి భాస్కర రావు మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వం పై సానుకూల స్పందన ఉందని అదే ఆత్మవిశ్వాసం, ధైర్యం, ముందస్తు ప్రణాళికతో పార్టీ శ్రేణులు అడుగులు వేయాలని ఆదర్శ పాలన మళ్లీ జగనన్నతోనే సాధ్యమవుతుందనీ అన్నారు. అందుకే వైయస్ జగన్ మళ్ళీ మళ్ళీ కావాలని ఉపముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. టిడిపి గురించి మాట్లాడాలంటే జనం అసహ్యించుకుంటున్నారు. వైసీపీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా, ఐక్యత గా కార్యాచరణ చేయాలి కర్రీ సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉరుకోటి అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తీ భాస్కరరావు, వైఎస్ఆర్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, మండల జేసీయస్ కన్వీనర్ కె.వి రమణ ఏటుకూరి అప్పారావు, మండల అధ్యక్షులు బూరె బాబురావు, రెడ్డి జగన్ మోహన్, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






కేసీఆర్ నుండి బి ఫామ్ అందుకొన్న
సత్తుపల్లి ఏంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య



ప్రగతి భవన్ లో..కేసీఆర్ గారి చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న సూర్యాపేట బిఆర్ యస్ అభ్యర్థి
జగదీష్ రెడ్డి గారు ,మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థులు